


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం 16-2-2026 | పేజీలు : 10


# హర హర మహాదేవ శంభో శంకరా

2లో












## దుర్గామాతను దర్శించుకున్న ఎస్పీ దంపతులు

మెదక్, ఏడుపాయల (ప్రజాజ్యోతి ) ి బ్రవరి 15: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయాన్ని ఆదివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎస్పీకి తీర్థప్రసాదాలు అందజేశారు. శివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు చేపట్టిన భద్రతా చర్యలపై ఎస్పీ అధికారులతో చర్చించారు. క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. భక్తులు శాంతియుతంగా దర్శనం చేసుకోవాలని కోరుతూ, జిల్లా ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## వన దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

### ప్రత్యేక పూజలు చేసి జాతరను ప్రారంభించిన మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ ఏడుపాయల (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 15: మహా శివరాత్రిని పురస్కరిం చుకొని వైభవంగా ప్రారంభ మైన ఏడుపాయల జాతర ఉత్సవాలు.రాష్ట్ర ప్రభుత్వం తరుపన వనదుర్గ మాతకు పట్టువస్త్రాలను ఆదివారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ దంపతులు అమ్మ వారికీ సమర్పించి మహా జాతరను ప్రారంభించారు.మూడు రోజుల పాటు జరిగే జాతరకు దేవదాయ శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది.

**సిసి నిఘా లో పోలీసులు**

గట్టి బందోబస్తూ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ప్రజలందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట అదనపు కలెక్టర్ నగేష్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ , చంద్రశేఖర్ ,ఆలయ కార్యనిర్వహణాధికారి వీరేశం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకరా

## ఏడుపాయల జాతరకు పోటెత్తిన భక్తులు

## మంజీరాలో స్నానాలు విరమించిన ఉపవాస దీక్షలు

## జాతరలో భక్తులకు సకల సౌకర్యాలు

## అమ్మ సేవలో ఎమ్మెల్యే రోహిత్,జిల్లా కలెక్టర్, ఎస్పీ

## జాతర పర్యవేక్షణ లో జిల్లా అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ



మెదక్ జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) : పిబ్రవరి 15: తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత దర్శనానికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయం నుండి మోతాదులో రాగా సాయంత్రం వరకు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆదివారం ప్రారంభం కావున మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు దంపతులు ప్రభుత్వం తరపున అమ్మ వారికీ పట్టు వస్త్రాలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు విచ్చేసి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.మహా జాతరకు విచ్చేసిన భక్తులు మంజీరా నదీపాయలో స్నానం ఆచరించి అమ్మ వారి సన్నిధిలో ఉపవాస దీక్షను విరమించారు.దుర్గామాతను దర్శించుకుని పునీతుల య్యారు. పెద్ద ఎత్తున జరిగే మహా జాతరకు అధికార యంత్రాంగం సకల ఏర్పాట్లు చేయగా జిల్లా నలుమూలల నుండి కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక , హైదరాబాద్ జంట నగరాల నుండి విచ్చేయనున్న భక్తులతో ఏడుపాయల ప్రాంగణం అంతా కిటకిటలాడింది.

ఏడుపాయల జాతర ఆవరణలో ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆలయ నిర్వహణధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుపాయల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా శాఖలను సమన్వయం చేస్తూ సకల సౌకర్యాలు పూర్తి చేసినట్లు చెప్పారు.ఈ జాతరకు రాష్టం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోప తండోలుగా తరలి రావడంతొ ప్రతి భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన జాతర నిర్వహణకు. త్రాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివృద్ధి, క్యూలైన్ ఏర్పాటు తదితర అనేక ఏర్పాట్లు గత జాతర అనుభవాలను పరిగణన లోకి తీసుకొని లోపాలను సరిదిద్దుకుంటు ఏర్పాట్లను విస్తృత పరిచడంతో . భక్తులు సజావుగా దర్శనం చేసుకుంటున్నారు.ఈ ఆలయంలో వనదుర్గమ్మ రూపంలో అమ్మవారు భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలందుకుంటున్నారు. పారిశుధ్యం పై జిల్లా పంచాయతీ రాజ్ శాఖ యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పారిశుధ్య నిర్వహణకు కార్మికులతొ ఎప్పటికప్పుడు చెత్త ను శుభ్రం చేయిస్తున్నారు.శాంతి బద్రతల పరిరక్షణకు, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పకడ్బందీ , చర్యలు చేపట్టింది. వేల పోలీస్ సిబ్బందితో సిసి కెమెరాలు, జాతర పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ ' స్థలాలను ఎర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి ఆలయ కార్యనిర్వాహణాధికారి రమేష్,చంద్ర శేఖర్,సిబ్బంది సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి,సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు



## తప్పిపోయిన బాలికను తల్లి చెంతకు చేర్చిన జిల్లా అదనపు ఎస్పీ

మెదక్, ఏడుపాయల (ప్రజాజ్యోతి )ఫిబ్రవరి 15 ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ ప్రాంగణంలో తప్పిపోయిన ఐదు సంవత్సరాల బాలికను తల్లి చెంతకు చేర్చిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మానవీయతను చాటుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భారీగా భక్తుల రద్దీ ఉన్న నేపథ్యంలో ఐదు సంవత్సరాల బాలిక తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి ఏడుస్తూ కనిపించింది. ఈ సమయంలో బందోబస్తును పరిశీలిస్తూ వచ్చిన అదనపు ఎస్పీ మహేందర్ ఆ బాలికను గమనించారు. వెంటనే బాలికను దగ్గరకు తీసుకుని, బిస్కెట్ ప్యాకెట్లు కొనిచ్చి, వాటర్ బాటిల్ అందజేసి ఆప్యాయంగా మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం బాలిక నుంచి తల్లిదండ్రుల వివరాలను తెలుసుకున్నారు. సమాచారం సేకరించిన తర్వాత సంబంధిత పోలీస్ సిబ్బంది సహకారంతో బాలిక తల్లిదండ్రులను గుర్తించి, సురక్షితంగా బాలికను వారి చెంతకు అప్పగించారు. బాలికను తిరిగి పొందిన తల్లిదండ్రులు పోలీస్ శాఖకు, ముఖ్యంగా అదనపు ఎస్పీ మహేందర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## బంజారాల ఆరాధ్యుడు శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం( ప్రజాజ్యోతి ) పిబ్రవరి 15: బంజారా జాతి ఆరాధ్య దైవం, మహనీయుడు సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ఘనంగా నివాళు లర్పిం చారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయం లో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి బంజారా సోదరుల ఆరాధ్యం కు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శతాబ్దాలు గడిచినా సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ గారిని బంజారా జాతి మరవకపోవడం ఆయన చూపిన ధర్మ మార్గం, సేవా తత్వం ఎంత గొప్పదో తెలియజేస్తుందని అన్నారు. సమానత్వం, నైతిక విలువలు, సామాజిక ఐక్యత కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, యువత అధ్యక్షులు సంతోష్ రావు, మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి,డీసీ ఎం ఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్ర సేనారెడ్డి ,బంజారా సర్పంచులు వస్త్రం తండా సర్పంచ్ మాలవత్ వినోద్ నాయక్,ఉపసర్పంచ్ రామావత్ సంతోష సుధాకర్, నాయిని జలాల్పూర్ సర్పంచ్ దేవుజా నాయక్, సీతారాం తండా సర్పంచ్ కమల మోహన్, ఉప సర్పంచ్ శివ రవీందర్ నాయక్, అంబుర్య నాయక్, కిషన్, లోక్య, జగన్, పాండు, రమేష్, శ్రీను, బన్సీలాల్ నాయకులు,ముత్యం ప్రవీణ్ కుమార్,బంజారా సోదరులు తదితరులు ఉన్నారు.

# భక్తుల దాహార్తి తీర్చడం గొప్ప నిర్ణయం

### చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే
### యువత అధ్యక్షులు సంతోష్ ను అభినందించిన సునీతా రెడ్డి

కొల్చారం( ప్రజాజ్యోతి) పిబ్రవరి 15: ఏడుపాయల వన దుర్గ మాత జాతరకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చాలని బి ఆర్ ఎస్ యువ నాయకుడు కోనాపూర్ సంతోష్ చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పోతం శెట్టిపల్లి చౌరస్తా టీ జంక్షన్ వద్ద ఏడుపాయల జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కొల్చారం మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మహాశివరాత్రి పురస్కరించుకొని ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌశంకర్ గుప్తా, కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి తో కలిసి రిబ్బన్ కత్తరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు



స్వామి, ఆంజనేయులు, మోత్కు మల్లేశం, మహేష్, విజయ్, రమణ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి, ప్రవీణ్ కుమార్, వేమారెడ్డి, ధనరాజ్, గౌరీ శంకర్, కాశీనాథ్, సిద్దు, సురేష్ గౌడ్, మురళి, భాగయ్య,శంకర్, భాస్కర్, జంగిటి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం జన్మదినం సందర్భంగా యువ నాయకులు చౌరిగారి భాస్కర్ ను ఎమ్మెల్యే శాలువా తొ ఘనంగా సన్మానించారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

### ఆలయాలకు బారులు తీరిన భక్తులు.
### సంగమేశ్వర మందిరంలో రుద్రాభిషేకాలు.
### వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు.
### శివపార్వతుల కళ్యాణం.. పల్లకి సేవ.

సదాశివపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నాడు పట్టణ మరియు మండల గ్రామాలలోని శివాలయాలలో ఉదయం 6 గంటల నుండి స్వామివారిని దర్శించేందుకు భక్తులు బారులు తీరారు. మండలంలోని నంది కంది గ్రామ శ్రీరామలింగేశ్వర ఆలయం దర్శించేందుకు మండలంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివలింగాన్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బుచ్చప్ప. గ్రామ సర్పంచ్ ఆర్ స్రవంతి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్ల చేశారు. పట్టణంలోని శ్రీ సంగమేశ్వర మందిరం. శంబి లింగేశ్వర మందిరం. ఈశ్వర మార్కండేయ మందిరం. బసవేశ్వర మందిరం. రవీంద్ర మాడల్ దగ్గర శివాలయం తదితర శివ ఆలయాలలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఓంనమశ్శివాయ నామస్మరణల మధ్య శివాలయాలు మార్మోగాయి. స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం ఆలయ భజన భక్త బృందం. పూజారులు జి మోహన్రావు. బి ఎన్ శంకర్రావు. నారాయణరావుల ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం8 గంటల వరకు సామూహిక రుద్ర అభిషేకం. దిల్వర్చన ప్రత్యేక పూజలతో పాటు



ఆలయంలో 7 గంటల నుండి నాట్ శిల్పా అకాడమీ శ్రీమతి భాగ్యరేఖ ఆధ్వర్యంలో చిన్నారుల కూచిపూడి నృత్యాలు. వివిధ సంస్కృతి కార్యక్రమాలు 9 గంటల నుండి12.30 వరకు కీర్తిశేషులు పాండురంగారావు రామదాసు దివ్య ఆశీస్సులతో. తిరు మల తిరుపతి దేవస్థానం సంగారెడ్డి బ్రహ్మశ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ పురాణ పండిత్ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ కథ శ్రవణం. అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం. ఉత్సవమూర్తుల పల్లకి సేవ. ఆలయ కమిటీ భజన భక్త బృందం ఆధ్వర్యంలో తెల్లవార్లు భజన కార్యక్రమం. కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మారేపల్లి వెంకటేశం గౌడ్ సౌజన్యంతో లడ్డు ప్రసాద వితరణ. ఈ ఉత్సవాలలో ఆలయ కమిటీ భక్త బృందం మల్లికార్జున పూర్ణచందర్. ఆకుల శివ కుమార్ మారేపల్లి చిన్న శివకుమార్. సుధాకర్. రాచన్న స్వామి. రామ్ రెడ్డి సుబ్రమణ్యం మణికంఠ. తదితర భజన భక్త బృందం.

# శివనామ కృపతో ప్రజలు చల్లంగా ఉండాలి

### అంకెనపల్లి ఇంద్రేశం మహదేవ్ ఆలయంలో కౌన్సిలర్ గౌరీ దేవి తుల్జ రామ్ పూజలు..

సదాశివపేట ఆంధ్రప్రభ ఫిబ్రవరి 15.. శివనామ కృపతో ప్రజలు సల్లంగా ఉండాలని కౌన్సిలర్ గారెల గౌరీ దేవి తుల్జారాం మహాశివరాత్రి పురస్కరించుకొని మండలంలోని అంకెనపల్లి ఇంద్రేశం మహాదేవ్ ఆలయంలో శివలింగానికి రుద్రాభిషేకం .బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివ నామ స్మరణ లోనే మనశ్శాంతి లభిస్తుందని. ప్రతి ఒక్కరూ దైవమార్గంలో నడుచుకోవాలి అన్నారు. ఆ పరమశివ నీ కృపతో ప్రజలుచల్లంగా ఉండాలని వేడుకుంటున్నామన్నారు. ఈ పూజా కార్యక్రమంలో బసవరాజ్ స్వామి దంపతులు. భక్తులు పాల్గొన్నారు



## భక్తులు కోరిన కోరికలు తీర్చే శ్రీ భద్రప్ప స్వామి



కల్హే ర్ 15.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి. కల్హేర్ మహాశివరాత్రి శు భాకాంక్షలు స్వాగతం-సుస్వాగతం కార్యక్రమ వివరాలు:తేదీ: 16 సోమవారం రోజు సాయంత్రం బండ్లు ఊరేగింపు తేదీ: 17/ మంగళవారం రోజు సాయంత్రం 4:00 గం॥లకు పోలేరమ్మ అమ్మవారికి బోనాలు ఒ రాత్రి భద్రప్ప ఆలయం వద్ద రథము ఊరేగింపు. తేదీ: 18/ బుధవారం రోజు మధ్యాహ్నం 1:00 గం॥లకు కుస్తీ పోటీలు నిర్వహించబడును శ్రీ భద్రప్ప స్వామి నిర్వాహక బంధం తెలిపారు అన్ని సకల సౌకర్యాలతో భక్తులకు అందుబాటులో ఉంటారని కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందగలరని కోరుచున్నారు

## సమానత్వానికి సమాజ మార్పు అవసరం

### ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:**సమాజంలో ప్రతి ఒక్కరూ సమానులనే భావన పెంపొందాలని, సమానత్వంఈ సాధనకు సమాజంలో మార్పు అత్యవసరమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా తిమ్మాపూర్ సబ్‌స్టేషన్ సమీపంలోని చిన్నగొట్టిముక్కుల శివారులో బంజారా సోదరులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గిరిజన సోదరులతో కలిసి సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత ఆలయాల వద్ద నిర్వహించిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,సద్గురు సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజంలో ఐక్యత,సమానత్వం సాధ్యమవుతాయని తెలిపారు.విద్య ద్వారానే సమాజంలో శాశ్వత మార్పు సాధ్యమని,ప్రతి ఒక్కరికీ విద్య అత్యంత అవసరమని స్పష్టం చేశారు.సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం తరఫున స్థలం కేటాయించినట్లు పేర్కొంటూ,వచ్చే ఏడాదికల్లా ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మన్సూర్,యాదగౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్,నిర్వాహకులు తేజస్విని రాజేందర్ నాయక్,హార్జా నాయక్, కిషన్ నాయక్,రంగీల ఆంజనేయులు,కమలపూల్ సింగ్,గేమ్ సింగ్,రాజ్‌కుమార్,సర్పంచులు నారాయణరావు, సహదేవ్,లక్ష్మీ దుర్గ్య నాయక్,విజయ్ నాయక్, ఉపసర్పంచ్ పాపయ్య,మునావత్ రవి నాయక్,రమేష్,తిరుపతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా శివరాత్రి వేడుకలు

## మరకత లింగానికి లక్ష పుష్పార్చన

జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ ) మహాశివరాత్రి సందర్భంగా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఒకే ప్రాంగణంలో ప్రతిష్ఠించిన 12 జ్యోతిర్లింగాలను భక్తులు దర్శించి ప్రత్యేక అర్చనలు చేసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ సిద్ధేశ్వర స్వామి ఆధ్వర్యం లో రుద్రహోమం వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆయన పూర్ణాహుతి నిర్వహించి ఆశీర్వచనం అందించారు. తదుపరి మహిళలు, భక్తులు కలిసి మరకత లింగానికి లక్ష పుష్పార్చన చేశారు.



మంత్రధ్వనులు, శివనామస్మరణలతో ఆశ్రమం భక్తిరసంతో నిండిపోయి భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, పూజ శ్రీ నందిని గిరి మాత, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో నిరంతర నిఘా



## సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్

మెదక్ ఏడుపాయల (ప్రజాజ్యోతి) పిబ్రవరి 15: మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఏడుపాయలలో జరుగుతున్న జాతర నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును ఆదివారం పరిశీలించారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్ఠంగా ఉండాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణను కట్టుదిట్టంగా అమలు చేయాలని, పాసులు ఉన్న వాహనాలకు మాత్రమే అనుమతి కల్పించాలని



ఆదేశించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, వృద్ధులు, మహిళలు మరియు చిన్న పిల్లలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని సూచించారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందుగా కేటాయించిన ప్రదేశాల్లోనే వాహనాలను నిలిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతర పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిరంతర నిఘా కొనసాగించాలని, సీసీటీవీ కెమెరాలు మరియు కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షించాలని అన్నారు. డ్యూటీలో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి, అనుమానా స్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# నన్ను ఆదరించి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు



**11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ వైద్యం గోపి ప్రియాంక పవన్.**

సదాశివపేట ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి: పట్టణంలోని 11 వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించినందుకు ఐదు సంవత్సరాల పాటు ఒక సేవకురాలుగా పని చేస్తూ వార్డు అభివృద్ధి. పాటు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తానని కౌన్సిలర్ వైద్యం గోపి ప్రియాంక పవన్ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆకాశాన్నంటిన పండ్ల ధరలు..



సదాశివపేట ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి: సదాశివపేట పట్టణంలో మహాశివరాత్రి ఉపవాస దీక్ష పండ్లు ఫలాలకు రెక్కలు వచ్చాయి. భక్తులకు కొనలేని స్థితిలో పండ్ల ధరలు ఉండుటవలన ప్రజలు అవాక్అవుతున్నారు. శివరాత్రి పర్వదినాన పండ్లు తిని ఉపవాస దీక్షలు విరమించే భక్తులకు వాటి ధరలు చూసి అవాక్కైపోతున్నారు. నిత్యం ఉండే ధరల కంటే రెట్టింపు ధరలకు డిమాండ్ పెరిగింది. రోజంతా ఉపవాసం ఉండి శివనామ స్మరణ చేస్తున్న భక్తులకు పండ్ల ధరలను చూసి అయ్యా శివయ్య ఇవేమి ధరలు అనుకుంటున్నారు... భక్తుల అవసరాలను చూసి ఇదే అదునుగా పండ్ల ధరలు పెంచి వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. శివరాత్రి సందర్భంగా ధరలు పెంచే అమ్ముతున్న పండ్ల వ్యాపారులు.

## పూర్వ విద్యార్థుల మిత్ర బృందం ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు..

సదాశివ పేట ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి: మహా శివరాత్రి సందర్భంగా శ్రీభ్రమరాంబ మల్లికార్జున దేవాలయం నందు పూర్వ విద్యార్థుల మిత్ర బృందం 1983-84 పదో తరగతి బ్యాచ్ దంపతుల అందరూ ఉపవాస దీక్షతో స్వామి వారికి రుద్రభిషేకం. బిల్వార్చన. మరియు రుద్ర హోమం నిర్వహించినారు ఇట్టి పూజా కార్యక్రమంలోకార్యక్రమం లో దంపతులు గంట శివయ్య ఈశ్వరమ్మ, తుమ్మలపల్లి పృథ్వీ రాజ్ అనురాధ. కనిగిరిశంకర్ గౌడ్ అనురాధ,పులుమామిడి వీరేషం సుధా సుప్రియ చిలుకూరి రవేందర్ సుధ, వారధి శంకరప్ప జయశ్రీ, తోట ప్రమోద్ మాధవి శ్రీశైలం సంగీత జనార్దన్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రావు పాల్గొన్నారు.



# కొడిపల్లిలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్



కొడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి15 గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ ప్రాయుడని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలు ఆదివారం కొడిపల్లి మండల కేంద్రంలో గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని సేవాలాల్ చిత్రపటం తో ధర్మసాగర్ గేటు సేవాలాల్ జగదాంబ ఆలయం నుండి భారీగా ర్యాలీ నిర్వహించారు. కొడిపల్లి మినీ గురుకులం పాఠశాల విద్యార్థినిలు గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి డీజే పాటలకు నృత్యాలు చేశారు . చిన్నారుల నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. అనంతరం కొడిపల్లి గ్రామ శివారులో జగదాంబ సేవాలాల్ ఆలయం వద్ద విద్యుత్ ఏడి దశరథ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి , సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ... ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజు అని ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. బి ఆర్ ఎస్ హయాంలో గిరిజనులకు పెద్దపీటవేశామని అన్నారు. సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు జగదాంబ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజు నాయక్,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కవిత అమర్ సింగ్ ,మాజీ ఎంపీటీసీ సునీత కిషన్ నాయక్, బంజారా బేరి జిల్లా అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్, ఏడి దశరథ్ నాయక్ , సీఐ సామ్యా నాయక్, పంచాయతీ కార్యదర్శి . ఇట్యా నాయక్ , సర్పంచులు ఎల్లం, మహిపాల్ రెడ్డి ,రవి యాదవ్, కోల శ్రీనివాస నాయక్, మూడ్ ధన్ సింగ్ నాయక్ ,ధనరాజ్, గణేష్ నాయక్, మహేందర్ నాయక్ మాజీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, దన్ సింగ్ నాయక్, యూత్ ఆర్గనైజర్ అధ్యక్షుడు అమర్ సింగ్, నాయకులు అమర్ సింగ్ ,కోత్ర శ్రీను నాయక్, దూద్యా నాయక్, లాల్య నాయక్, కిషన్ నాయక్ శంకర్ నాయక్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ,నాయకులు, శంకర్ నాయక్, మురళి నాయక్ రామచంద్రనాయక్ యువకులు మహిళలు పాల్గొన్నారు

# లింగోజీగూడ తండాలో యతిన్ ట్రస్టు ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ల పంపిణీ

### సేవలను మరింత విస్తరిస్తాం: ట్రస్టు చైర్మన్ మెగావత్ రవి నాయక్



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15: సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతూ,భవిష్యత్తులో యతిన్ ట్రస్టు సేవలను మరింత విస్తరిస్తామని ట్రస్టు ఫౌండర్ చైర్మన్ మెగావత్ రవి నాయక్,మెగావత్ శాంతి నాయక్ తెలిపారు.యతిన్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం లింగోజీగూడ తండాలో యువత సభ్యులకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ట్రస్టు ద్వారా పేద విద్యార్థుల చదువులకు సహాయ సహకారాలు అందించడం, గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం,పూర్తిగా నిరుపేదలకు అవసరమైన సహాయాలను అందించడం జరుగుతుందని వివరించారు. అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగోజీగూడ సర్పంచ్ బాసంపల్లి అమృత అశోక్ గౌడ్,ఉపసర్పంచ్ మాలోత్ గన్య నాయక్,అరవింద్ గౌడ్,మాలోత్ రమేష్ నాయక్,అరుణ్ నాయక్,దుర్గ నాయక్, యువత సభ్యులు,తండా వాసులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన మల్లికార్జున స్వామి దేవాలయం

### మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు పండ్ల పంపిణీ



వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15 మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలోని భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం లో మహాశివరాత్రి పర్వదినం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.భక్తి, సేవ, సంప్రదాయాల సమ్మేళనంగా ఈ శివరాత్రి వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత మధురంగా మార్చాయి.ఈ పవిత్ర సందర్భంగా సామాజిక సేవాభావంతో ఆగం రవీందర్ గౌడ్ భక్తులకు పండ్లను పంపిణీ చేసి అందరి అభినందనలు పొందారు. ఉపవాస దీక్షల్లో పాల్గొన్న భక్తులకు స్వయంగా పండ్లు అందిస్తూ సేవామూర్తిగా నిలిచారు.తెలంగాణ కాశీగా పేరుగాంచిన ఈ దేవాలయం కాకతీయుల కాలానికి చెందిన ప్రాచీన కట్టడం కావడం విశేషం. ప్రతి ఏడాది శివరాత్రి వేళ ఇక్కడ భారీగా భక్తులు తరలి వస్తారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, వైస్ చైర్మన్ కొమిరిశెట్టి నంబాద్రి గుప్త, కోశాధికారి జగ్గ అశోక్ గౌడ్, రాజ్ పురోహిత్ నరేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## ఏడుపాయలకు తరలిన బండ్లు

కొల్చారం (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 15: మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఏడుపాయలలో జాతర రెండవ రోజు అమావాస్య నాడు బండ్లు ఊరేగిస్తారు. అనావాయితీ .అందులో భాగంగా మండల కేంద్రమైన కొల్చారం నుండి ఆదివారం బాజా భజంత్రిల మధ్య ఏడుపాయలలో అమ్మ వారి సన్నిధిలో ఊరేగించడానికి తరలి వెళ్లాయి .ఈ కార్యక్రమం లో బండ్ల యజమానులు కాడిగే యాదయ్య, భూపాల్, చాకలి యాదగిరి, సత్తయ్య, శ్రీనివాస్, శేఖర్, తదితర మహిళలు ఉన్నారు

## మహా శివరాత్రి పర్వదినాన పెద్ద గొట్టుముక్కల గ్రామంలో నూతన బోరు తవ్వకం ప్రారంభం



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివ్వంపేట మండలం పెద్ద గొట్టుముక్కల గ్రామంలో నూతన బోరు తవ్వకాన్ని ప్రారంభించారు.గ్రామంలోని 8వ మరియు 9వ వార్డుల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేయగా,సర్పంచ్ నవీన్ వెంటనే స్పందించి మాజీ సర్పంచ్ గోలిపల్లి కవిత హన్మంత్ రెడ్డి సహకారంతో బోరు తవ్వక పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి,ఉప సర్పంచ్ ఆంజనేయులు,వార్డు సభ్యులు అల్లాడి వీరేశం,లాలలో నవీన్,బేరి సాయికుమార్, కాళ్ళ హరీష్,చేత్రి మల్లమ్మ,చేగురి లత,పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు చంద్రారెడ్డి,మురళి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేష్ గౌడ్,గౌండ్ల నాగయ్య,వాకిటి వీరారెడ్డి, మసాయా పోచయ్య,ప్రభాకర్ గౌడ్,సింగిరెడ్డి అంజిరెడ్డి, మంగలి ఆంజనేయులు,రామారం నాగరాజు, వాకిటి అంజిరెడ్డి, అరవింద్ రెడ్డి,పిల్లుట్ల గణేష్,జంగం నాగరాజు,కమిలి నగేష్ గారు, అజయ్ గారు, సామల గోపాల్,సామల వెంకటేష్, సామల నగేష్,జంగని బిక్షపతి, మోకాల అనిల్,గంజి బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి తీసుకున్న ఈ చర్యపై హర్షం వ్యక్తం చేశారు.

# ఉచిత బస్సును ప్రారంభించిన జిల్లా కలెక్టర్

## అమ్మను దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



మెదక్,ఏడుపాయల( ప్రజాజ్యోతి ) 15 ఫిబ్రవరి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయాల లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వనదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ మహా జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు ,ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు.అనంతరం ఉచిత మహిళా బస్సును కలెక్టర్ ప్రారంభించారు. అదనపు కలెక్టర్ నగేష్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ,చంద్రశేఖర్ ,ఆలయ కార్యనిర్వహణాధికారి వీరేశం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ తండాలో ఘనంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

## పబ్బ మహేష్ గుప్త జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు, భోగ్ బండార్ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. గిరిజన సోదరులు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానులనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని, సమానత్వం కోసం సమాజ మార్పు అవసరమని బంజారా నాయకులు పేర్కొన్నారు. సద్గురు సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గంలో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉసిరికాపల్లి సర్పంచ్ మత్రి సుజాత కృష్ణారెడ్డి, భీమ్లా తండా సర్పంచ్ కెతావత్ లక్ష్మీ దుర్గ నాయక్, కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన సోదరులతో కలిసి సేవాలాల్ మహారాజ్ మరియు జగదాంబ మాత ఆలయాల వద్ద నిర్వహించిన భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జయంతి వేడుకల సందర్భంగా శంకర్ తండా ఆలయ కమిటీ సభ్యులు, తండా పెద్దలు మరియు యువకులు పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పబ్బ మహేష్ గుప్త జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ శివంపేట మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఉసిరికాపల్లి సర్పంచ్ మత్రి సుజాత కృష్ణారెడ్డి శంకర్ తండా సేవాలాల్ ఆలయం వద్ద భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, వేణు, జనార్ధన్ రెడ్డి, గోపాల్, నిరుడి కృష్ణ, నరసింహారెడ్డి, ధర్మేందర్ రెడ్డి, శ్యామ్, జయంత్, ప్రశాంత్, రమేష్, హీరాసింగ్, నరేష్, తుకారం, గంగ తదితరులు, శంకర్ తండా యువకులు, తండా పెద్దలు మరియు భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక శివరాత్రి

## నేడు కూడా శివాలయాల్లో పూజలు కార్యక్రమాలు

## శివనామంతో మారుమోగిన మండలం రామాయంపేట పట్టణ శివాలయాలు



రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 విశ్వానికి ఆది గురువు లయకారుడు పరమేశ్వరుడు బోలా శంకరుడైన ఈశ్వర పరమాత్మకు శివరాత్రి భక్తి నైవేద్యంగా భక్తులు ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో మనసును అర్పించే పండుగ పల్లె పట్టణం దేశాలలో కూడా శివరాత్రి పండుగ ప్రశాంత ఆధ్యాత్మికంగా మనుషులలో భక్తి భావాన్ని నింపుతుందని పండితులు తెలుపుతారూ రామాయంపేట పట్టణంలో మరియు మండలంలో శివాలయాల్లో సామాన్య ప్రజల నుండి పండితుల వరకు కూడా శివరాత్రి పండుగ ప్రతిసారి ఘనంగా నిర్వహించడం ప్రతి ఇంటిలో వాడవాడల్లో ఉపవాసం మరియు శివనామ స్మరణ జరుగుతూ ఉంటుంది. ఆదివారం శివరాత్రికి ముందు పవిత్రంగా ఉండడానికి పరిశుభ్రత పాటించి శివభగవానుని స్వరూపాన్ని ధ్యానించి ఆ రోజు మొత్తం కూడా ఉపవాసం నిర్వహిస్తున్నారు. మండలం ఆనుకొని ఉన్న రాజరాజేశ్వర గుట్ట కాకిలగండి కైలాస కోటగిరి దేవాలయంలో భక్తుల పరవశంతో భజనలు పూజలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. పట్టణంలోని సీతయ్య గుడి బైపాస్ పక్కనే ఉన్న రాజరాజేశ్వర దేవాలయం శాంతమ్మ గుడి పాండవుల చెరువుల గుడిలో సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి దీపారాధన సాంప్రదాయంగా వస్తున్న పత్రి ఆకులతో ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రతి దేవాలయం వద్ద కిక్కిరిసిన భక్తుల సందోహం శివనామంతో మారుమోగింది. నేడు కూడా రాజరాజేశ్వర గుట్ట వద్ద కాకుల గండి వద్ద అగ్గిగుండాలు మరియు అన్న ప్రసాదం జరుగుతుంది. పాండవుల చెరువుల కట్ట నీ వెలసిన నాగులమ్మ గుడి వద్ద శివరాత్రిని పురస్కరించుకొని ద్వాదశ లింగాల పూజలు ఊరేగింపు జరిగింది భక్తులకు ప్రసాద వితరణ చేసినట్లు సత్యనారాయణరావు తెలిపారు.